ఇప్పుడు పూర్తిచేస్తే...
డిగ్రీ చెల్లుతుందా?

బీటెక్ (2009–2013) చదివాను. కొన్ని సబ్జెక్టులు మిగిలాయి. కాలేజికి వెళ్తే మిగిలిన సబ్జెక్టులు పూర్తిచేసుకోమని అనుమతి ఇచ్చారు. ఇప్పుడు అవి పాసైతే.. ఆ డిగ్రీ చెల్లుబాటవుతుందా? - ప్రవీణ్ కుమార్

■ మీరు 13 నుంచి ఈ పది సంవత్సరాల్లో ఏం చేశారో, ఇంజినీరింగ్‌లో ఎన్ని సబ్జెక్టులు మిగిలాయో చెప్పలేదు. కళాశాల వారు మిమ్మల్ని మిగిలిన సబ్జెక్టులు పూర్తి చేసుకోవడానికి అనుమతించారంటే... ఆ కళాశాల అనుబంధ యూనివర్సిటీ నిబంధనలకు లోబడే చెప్పివుండాలి. ఆ విషయాన్ని మీ అనుబంధ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి నుంచి ధ్రువీకరించుకోండి. కొన్ని సందర్భాల్లో యూనివర్సిటీలు సబ్జెక్టులు మిగిలిపోయి డిగ్రీ పూర్తి చేయలేకపోయిన వారికి ఒక్క చివరి అవకాశంగా ప్రత్యేక వెసులుబాటును కల్పించి, పరీక్షలు రాసే అవకాశాన్ని ఇస్తూ ఉంటాయి. బహుశా, మీ యూనివర్సిటీ కూడా అలా చేసి ఉండొచ్చు.

మీరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇంజినీరింగ్ పూర్తిచేసే ప్రయత్నం చేయండి. చివరిగా - ఏదైనా యూనివర్సిటీ, యూజీసీ నిబంధనలకు లోబడి ఇచ్చిన డిగ్రీ చెల్లుబాటు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ ఉద్యోగావకాశాలు చదివిన డిగ్రీతో మాత్రమే కాకుండా.. మీ విషయ పరిజ్ఞానం, నైపుణ్యాలపై కూడా ఆధారపడి ఉంటాయి.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఐటీ కెరియర్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యం గురించి కొత్తగా చెప్పాల్సిన పని లేదు. ఇప్పుడు దానికి అదనంగా జెనరేటివ్ ఏఐ కొత్త అవకాశాలకు తెర తీస్తోంది. కెరియర్ ప్రారంభదశలో ఉన్నవారైనా, నైపుణ్యాలను మెరుగు పరుచుకోదలచుకునే వారైనా దీన్ని నేర్చుకుంటే అవకాశాలను మరింత విస్తృతం చేసుకోవచ్చు.

జెన్ ఏఐ.. సై అందామా?

జనరేటివ్ (జెన్) ఏఐ ప్రధాన లక్ష్యం యూజర్లకు కంటెంట్ క్రియేట్ చేయడానికి ఉపయోగపడటం. అడిగిన క్వెరీలకు ఇది వివిధ ఇన్‌పుట్స్‌ను ఆధారంగా చేసుకుని జవాబు ఇస్తుంది. ఈ పద్ధతిలో ఇన్‌పుట్, అవుట్‌పుట్ మోడల్‌లో టెక్స్ట్, ఇమేజెస్, సౌండ్స్, యానిమేషన్, 3డీ మోడల్స్.. వంటి డేటా ఉంటుంది. దీన్ని ఉపయోగించడం తేలిక కావడం, సమీప భవిష్యత్తులో దీని వాడకం మరింత పెరుగుతుందనే అంచనాలతో ఈ అంశానికి ప్రాముఖ్యం పెరుగుతోంది.

నిజానికి ఇది పూర్తి కొత్త టెక్నాలజీ కాదు, దీన్ని 1960ల్లోనే చాట్‌బోట్స్ కోసం ఉపయోగించారు. అయితే 2014లో జెనరేటివ్ అడ్వర్సరల్ నెట్‌వర్క్స్- జీఏఎన్స్ (ఒక రకమైన మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్స్) తయారయ్యేవరకూ ఇది అంతగా ప్రాచుర్యంలోకి రాలేదు. ఇది ఏ విధమైన కంటెంట్‌నైనా మెరుగ్గా చేసేందుకు సహాయపడుతుంది. ఈ టెక్నాలజీతో అత్యంత ఉపయోగకరమైన ఎడ్యుకేషనల్ కంటెంట్‌ను తయారుచేయవచ్చు. అదే సమయంలో దీని ద్వారా డీప్ ఫేక్ చిత్రాలు, వీడియోలు, నష్టదాయకమైన సైబర్ సెక్యూరిటీ అటాక్స్ వంటివి అధిక మయ్యే ప్రమాదమూ పెరిగింది.

ఎలా పనిచేస్తుంది?

జెనరేటివ్ ఏఐ పాత డేటాను ఉపయోగించడంలోనూ కొత్త కంటెంట్‌ను సృష్టించడంలోనూ న్యూరల్ నెట్‌వర్క్స్‌ను ఉపయోగిస్తుంది. ఎక్కువ సంఖ్యలో అస్తవ్యస్తంగా ఉన్న డేటాను సక్రమంగా నిర్వహించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. మల్టిపుల్ టాస్కులను నిర్వహించే ఏఐ సిస్టమ్స్‌కు ఈ ఫౌండేషన్ మోడల్స్ ఎంతగానో పనిచేస్తాయి. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ టెక్స్ట్, ఇమేజ్, వీడియో, డిజైన్, మ్యూజికల్ నోట్స్, ఇతర ఏ విధమైన ఇన్‌పుట్‌ను అయినా ప్రాసెస్ చేసే విధంగా ఉంది. తొలుత ఉన్న జెన్ ఏఐ వెర్షన్స్‌లో డేటాను క్లిష్టమైన ప్రక్రియల ద్వారా ఇవ్వాల్సి వచ్చేది. డెవలపర్లు దీన్ని ఉపయోగించేందుకు పైతాన్ వంటి లాంగ్వేజ్‌లను వాడేవారు. అయితే ఇప్పుడు మెరుగైన యూజర్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు పరిశోధనలు జరిగాయి. తేలిక భాషలో అడిగినా సమాధానాలు చెప్పేలా కొత్త టెక్నాలజీ వస్తోంది. మొదట వచ్చిన జవాబు తర్వాత ప్రశ్నను మార్చవచ్చు, సంతృప్తికరమైన సమాధానం వచ్చేవరకూ ఎలా అంటే అలా అడగవచ్చు.

జెన్ ఏఐ ఫౌండేషన్ మోడల్స్‌కు జీపీటీ-3, స్టేబుల్ డిఫ్యూజన్ వంటి వాటిని ప్రధాన ఉదాహరణలుగా చెప్పవచ్చు. చాట్‌జీపీటీ వంటివి చిన్న టెక్స్ట్ రిక్వెస్ట్ ఆధారంగా పెద్ద వ్యాసం రాసేందుకు సహాయపడగలవు. అదే సమయంలో స్టేబుల్ డిఫ్యూజన్ ఫొటోరియలిస్టిక్ ఇమేజెస్ తయారుచేసేందుకు ఉపయోగపడుతుంది. వర్క్ ఫ్లో క్రియేటివ్స్, ఇంజినీర్స్, సైంటిస్ట్స్, రిసెర్చర్లు.. అందరికీ తమ పనిలో జెనరేటివ్ ఏఐ బాగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్‌ఎల్ఎమ్స్).. లక్షల కోట్ల సంఖ్య కలిగిన పారామీటర్స్‌తో ఎంతగానో మెరుగయ్యాయి.

అయితే మనం జెన్ ఏఐను వినియోగించడంలో ప్రాథమిక స్థాయిలోనే ఉన్నాం. తప్పు సమాధానాలు చెప్పడం, విచిత్రమైన జవాబులు రావడం వంటి సందర్భాలున్నాయి. ఇప్పటివరకూ ఇందులో జరిగిన అభివృద్ధి ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీని మెరుగుపరచడంలో ఉపయోగపడుతుంది. వ్యాపారాలు నడిచే తీరును మార్చగలదు. ఈ టెక్నాలజీ కోడ్ రాయడం, కొత్త మందులను కనిపెట్టడం, ఉత్పత్తులను అభివృద్ధి చేయడం, వ్యాపార ప్రక్రియలను తిరిగి డిజైన్ చేయడం, సప్లై చెయిన్స్‌ను నడిపించడంలో సహాయపడుతుంది.

వీటిలో ఏమున్నాయి?

జనరేటివ్ ఏఐ టూల్స్‌లో చాలా రకాలున్నాయి. టెక్స్ట్, ఇమేజినరీ, మ్యూజిక్, కోడ్, వాయిస్‌లను ఉపయోగిస్తూ క్వెరీలు అడిగేలా ఉన్న వీటిలో ఏమున్నాయంటే..

- జీపీటీ, జాస్పెర్, ఏఐ-రైటర్, లెక్స్ వంటి టెక్స్ట్ జనరేషన్ టూల్స్
- డాల్-ఈ 2, మిడ్‌జర్నీ, స్టేబుల్ డిఫ్యూజన్ వంటి ఇమేజ్ జెనరేషన్ టూల్స్
- మ్యూజిక్ జనరేషన్ టూల్స్‌లో యాంపర్, డేటాబోట్స్, మ్యూజ్‌నెట్
- కోడ్‌స్టార్టర్, కోడెక్స్, గిట్‌హబ్ కోపైలెట్, ట్యాబ్‌నైన్ వంటి కోడ్ జనరేషన్ టూల్స్
- వాయిస్ సింథసిస్ టూల్స్‌లో డిస్క్రిప్ట్, లిస్టర్, పాడ్‌క్యాస్ట్ ఏఐ

> **జెన్ ఏఐ వాడకం రాబోయే రోజుల్లో పెరగబోతోంది. దీనికి ప్రాచుర్యం పెరగడంతో చాలా రకాల శిక్షణ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఇవన్నీ ఏఐ అప్లికేషన్ల రూపకల్పనలో డెవలపర్లకు సాయం చేస్తాయి. ఇతర కోర్సులు వ్యాపారాల్లో వినియోగాన్ని సులభతరం చేస్తాయి. జెన్ ఏఐ ఇంకా పరిణామం చెందుతోంది. ఎన్నో నూతన ఆవిష్కరణలకు కారణం అవుతోంది. దీని ద్వారా ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న ఎన్నో టూల్స్ మరింత మెరుగవుతాయి.**

ఏ ప్రయోజనాలు?

వ్యాపార రంగంలో అనేక చోట్ల జెనరేటివ్ ఏఐని ఉపయోగించవచ్చు. ఇది పనులు జరిగే తీరును మెరుగుపరచగలదు.

- కంటెంట్ రైటింగ్‌ను ఆటోమేట్ చేస్తుంది.
- ఈ-మెయిల్స్‌కు జవాబిచ్చే పనిని తగ్గిస్తుంది.
- టెక్నికల్ క్వెరీలకు సంబంధించిన సమాధానాలను మెరుగుపరుస్తుంది.
- క్లిష్టమైన సమాచారాన్ని ఒక పద్ధతిలో సమర్పిస్తుంది.

నేర్చుకోవడం ఎలా?

జెన్ ఏఐకి సంబంధించి ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో- ఇంట్రడక్షన్ టు జెన్ ఏఐ, జెనరేటివ్ ఏఐ విత్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్, జెన్ ఏఐ ఫండమెంటల్స్, జెన్ ఏఐ ఫర్ డేటా సైన్స్ - సాఫ్ట్‌వేర్ డెవలపర్స్, జెన్ ఏఐ ప్రాంప్ట్ ఇంజినీరింగ్ బేసిక్స్.. లాంటి కోర్సులు యుడెమీ, కోర్సెరా, స్కిల్ షేర్ వంటి పలు చోట్ల అందుబాటులో ఉన్నాయి. ఇంకా అడ్వాన్స్‌డ్ సర్టిఫికెట్ ప్రోగామ్స్ కూడా పలు సంస్థలు అందిస్తున్నాయి.

వచ్చే కాలంలో జెన్ ఏఐ వినియోగం కంటెంట్ క్రియేషన్, డేటా అనలిటిక్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, బిజినెస్ ఇన్‌సైట్, ఇంటర్నల్ కస్టమర్ సపోర్ట్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, సెక్యూరిటీ, ప్రాసెస్ ఆటోమెటేషన్.. వీటన్నింటిలో మరింత అధికం కానుంది. డేటా సైంటిస్ట్, మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్, ఏఐ రిసెర్చర్, అల్గారిదమ్ ఇంజినీర్, డీప్ లెర్నింగ్ ఇంజినీర్, ఎన్ఎల్‌పి ఇంజినీర్, ఏఐ చాట్‌బోట్ డెవలపర్, ప్రాంప్ట్ ఇంజినీర్స్, ఏఐ ఆర్టిస్ట్.. ఇలా ఈ రంగంలో పలు కెరియర్ల అవకాశాలున్నాయి. కంపెనీలు జెన్ ఏఐ సంబంధిత కెరియర్లలో పెరుగుదల కనిపిస్తున్నట్లు చెబుతున్నాయి. అందువల్ల దీనిపై అవగాహన పెంచుకోవడం ద్వారా మంచి అవకాశాలను అందుకోవచ్చు.

- ఏఐ చిప్ డిజైన్ టూల్ కంపెనీల్లో సినాప్సిస్, క్యాడెన్స్, గూగుల్ లాంటివి

ఏఐకీ, జెన్ ఏఐకీ తేడా

జెనరేటివ్ ఏఐ కొత్త కంటెంట్‌ను క్రియేట్ చేయడంపై, చాట్ రెస్పాన్స్‌లు ఇవ్వడంపై డిజైన్ల తయారీపై, డీప్ ఫేక్స్‌పై దృష్టి పెడుతుంది. ఇది క్రియేటివ్ ఫీల్డ్స్‌లో బాగా ఉపయోగపడుతుంది. ఎన్నో విధాలైన కొత్త అవుట్‌పుట్స్‌ను సిద్ధం చేస్తుంది. ట్రాన్స్‌ఫార్మర్స్, జీపీఎన్, వీఏఈ వంటి న్యూరల్ నెట్‌వర్క్ టెక్నిక్స్ మీద ఆధారపడి పనిచేస్తుంది. మిగతా రకాలైన ఏఐ సాధారణ న్యూరల్ నెట్‌వర్క్స్, రీయిన్‌ఫోర్స్‌మెంట్ లెర్నింగ్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగిస్తాయి. జెన్ ఏఐ కంటెంట్ జనరేషన్‌కు అడిగిన క్వెరీలను ఆధారంగా చేసుకుని పనిచేస్తుంది. సాధారణ ఏఐ ముందుగా ఇచ్చిన నిబంధనలకు లోబడి పనిచేస్తుంది. రెండింటికీ తమవైన బలాలూ, బలహీనతలూ ఉన్నాయి.

భవిష్యత్తు?

సమీప భవిష్యత్తులో జెన్ ఏఐ వాడకం చాలాచోట్ల పెరుగుతుందని అంచనా. అదేసమయంలో దీని వినియోగం మరీ అధికం అవ్వడం దీని సురక్షితమైన, బాధ్యతాయుతమైన వినియోగాన్ని గుర్తు చేస్తుంది. అయితే కొత్తలో వచ్చిన ఇబ్బందులు ఏఐ సృష్టించిన టెక్స్ట్, ఇమేజ్, వీడియో ఏదో, వాస్తవమైనవి ఏవో గుర్తించేలా చేయనున్నాయి. దీనికి ప్రాచుర్యం పెరగడంతో చాలా రకాల శిక్షణ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఇవన్నీ ఏఐ అప్లికేషన్ల రూపకల్పనలో డెవలపర్లకు సాయం చేస్తాయి. ఇతర కోర్సులు వ్యాపారాల్లో వినియోగాన్ని సులభతరం చేస్తాయి. జెన్ ఏఐ ఇంకా పరిణామం చెందుతోంది. ఎన్నో నూతన ఆవిష్కరణలకు కారణం అవుతోంది. దీని ద్వారా ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న ఎన్నో టూల్స్ మరింత మెరుగవుతాయి. రోజువారీ పనులు ఇంకా సులభమయ్యేలా చేయగలుగుతాయి.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

ప్రూఫ్‌రీడింగ్

సంస్థ: సిద్ధి వినాయక క్రియేటివ్ ల్యాబ్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మార్చి 27
అర్హతలు: ప్రూఫ్‌రీడింగ్, తెలుగు రచనా నైపుణ్యం
internshala.com/i/d18859

వీడియో ఎడిటింగ్/ మేకింగ్

సంస్థ: రిజల్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: మార్చి 25
అర్హతలు: అడోబ్ క్రియేటివ్ సూట్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
internshala.com/i/065ff2

ట్రావెల్ అండ్ టూరిజం

సంస్థ: నైన్ టూర్స్
స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: మార్చి 25
అర్హతలు: హాలీడే ప్యాకేజ్ డిజైన్, ఎంఎస్-ఎక్సెల్, ట్రావెల్ ఐటినరరీ మేకింగ్ నైపుణ్యాలు
internshala.com/i/69b752

వర్క్ ఫ్రమ్ హోమ్

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: జవోప్స్
స్టైపెండ్: నెలకు రూ.7,000-20,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: కాపీరైటింగ్, సీఎస్ఎస్, డిజిటల్ అడ్వర్టైజింగ్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మార్కెటింగ్, ఫేస్‌బుక్ యాడ్స్, గూగుల్ యాడ్‌వర్డ్స్, హెచ్‌టీఎంఎల్ నైపుణ్యాలు
internshala.com/i/7daa79

టెలికాలింగ్

సంస్థ: పాఠశాల స్పార్క్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: ఇంగ్లిష్, హిందీ మాట్లాడటం, మార్కెటింగ్, సేల్స్ నైపుణ్యాలు
internshala.com/i/5b4bd2

వీడియో ఎడిటింగ్/ మేకింగ్

సంస్థ: ఐసీ టేల్స్
స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: కేన్వా, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
internshala.com/i/700626

సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: వాట్‌ఏపోర్ట్రెయిట్.కామ్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ రాయడం, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సెర్చ్ ఇంజిన్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/f2eed2

ఫైనాన్షియల్ స్ట్రాటజీస్

సంస్థ: ద స్మార్ట్ ట్రేడర్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం
internshala.com/i/5c8923

ఆపరేషన్స్

సంస్థ: గ్రివా క్యాపిటల్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: క్లయింట్ రిలేషన్‌షిప్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్ - ఎక్సెల్, పవర్‌పాయింట్, వర్డ్ నైపుణ్యాలు
internshala.com/i/2a977d

ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్

సంస్థ: కన్‌ఫ్లుయెన్సర్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: డిజిటల్ అడ్వర్టైజింగ్, డిజిటల్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడం, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యాలు
internshala.com/i/00b793

యూఐ/యూఎక్స్ డిజైన్

సంస్థ: సీక్వెన్జ్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.4,000-7,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫిగ్మా, యూఐ అండ్ యూఎక్స్, యూజర్ ఇంటర్‌ఫేస్ డెవలప్‌మెంట్ నైపుణ్యాలు
internshala.com/i/ea6f68

యాక్టింగ్

సంస్థ: ఆస్సర్‌వన్
స్టైపెండ్: నెలకు రూ.1,000-3,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: ఇంగ్లిష్, హిందీల్లో సంభాషణ నైపుణ్యం
internshala.com/i/b514d0

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

ఎడ్‌సిల్‌లో టీచర్ ట్రెయినీలు

నోయిడాలోని ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్... ఒప్పంద ప్రాతిపదికన శ్రీలంకలోని పాఠశాలల్లో 50 టీజీటీ, పీజీటీ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
సబ్జెక్టులు: ఇంగ్లిష్, మ్యాథమెటిక్స్, బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్ డిగ్రీ, బీఈడీ, పని అనుభవంతో పాటు తమిళం/ ఆంగ్ల భాషల్లో బోధన ప్రావీణ్యం.
వయసు: 65 ఏళ్లు మించకూడదు.
జీతం: నెలకు రూ.1,25,000.
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: 20-04-2024.
వెబ్‌సైట్: https://hcicolombo.gov.in/edu_consult

239 ఇండస్ట్రియల్ ట్రెయినీ పోస్టులు

తమిళనాడు రాష్ట్రం నైవేలిలోని నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్... 239 ఇండస్ట్రియల్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
1. ఇండస్ట్రియల్ ట్రెయినీ/ ఎస్ఎంఈ అండ్ టెక్నికల్): 100
2. ఇండస్ట్రియల్ ట్రెయినీ (మైన్స్ అండ్ సపోర్ట్ సర్వీసెస్): 139
అర్హత: టెన్త్, ఐటీఐ, సంబంధిత ట్రేడ్‌లో డిప్లొమా.
వయసు: యూఆర్/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 37 ఏళ్లు; ఓబీసీలకు 40 ఏళ్లు, ఎస్సీ/ఎస్టీలకు 42 సంవత్సరాలు మించకూడదు.
స్టైపెండ్: నెలకు ఇండస్ట్రియల్ ట్రైనీ/ ఎస్ఎంఈ అండ్ టెక్నికల్ అభ్యర్థులకు రూ.18,000 - రూ.22,000. ఇండస్ట్రియల్ ట్రెయినీ (మైన్స్ అండ్ సపోర్ట్ సర్వీసెస్) అభ్యర్థులకు రూ.14,000 - రూ.18,000.
ఎంపిక: రాత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా.
దరఖాస్తు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం: 20/03/2024.
దరఖాస్తు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ముగింపు: 19/04/2024.
వెబ్‌సైట్: www.nlcindia.in/new_website/index.htm

ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీలో ...

గాంధీనగర్‌లోని కేంద్ర హోం మంత్రిత్వశాఖకు చెందిన నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ 39 టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. ప్రొఫెసర్ 2. అసోసియేట్ ప్రొఫెసర్ 3. అసిస్టెంట్ ప్రొఫెసర్
విభాగాలు: ఫోరెన్సిక్ సైకాలజీ, న్యూరోసైకాలజీ, క్లినికల్ సైకాలజీ, క్రిమినాలజీ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఫోరెన్సిక్, ఫోరెన్సిక్ బయాలజీ/ బయోటెక్నాలజీ/ డీఎన్ఏ, ఫోరెన్సిక్ సైన్స్, జనరల్ కెమిస్ట్రీ, లా, ఫోరెన్సిక్ కెమిస్ట్రీ/ టాక్సికాలజీ, జనరల్ మేనేజ్‌మెంట్, అకౌంట్స్ అండ్ ఫైనాన్స్, డేటా అనాలసిస్, సైబర్/ ఐటీ/ డిజిటల్ ఫోరెన్సిక్స్/ పోలీస్ అడ్మినిస్ట్రేషన్/ సైన్స్.
అర్హత: కనీసం 60% మార్కులతో సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం.
జీతం: నెలకు ప్రొఫెసర్ పోస్టుకు రూ.1,59,100. అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుకు రూ.1,39,600. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు రూ.70,900.
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: రూ.1000. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఫీజులో మినహాయింపు ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 14-04-2024.
వెబ్‌సైట్: https://www.nfsu.ac.in/

పునశ్చరణ.. మార్కుల మంత్రం!

ఏడాది పొడవునా తరగతులకు హాజరైనా.. సకాలంలో నోట్సులూ, అసైన్‌మెంట్లన్నీ పూర్తిచేసినా.. పరీక్షలు దగ్గరపడుతుంటే మాత్రం ఒత్తిడి పెరుగుతూనే ఉంటుంది. చదివినవన్నీ పరీక్షల్లో వస్తాయో రావో... వచ్చినా... సమాధానాలు సరిగ్గా రాయగలుగుతారో లేదోననే సందేహాలు పీడిస్తుంటాయి. దీనికి పరిష్కారం?

పరీక్షల ముందు ఎక్కువగా దృష్టి పెట్టాల్సింది పునశ్చరణ మీదే. ముందుగానే దీనికి టైమ్ టేబుల్‌ను సిద్ధం చేసుకోవాలి. ఇది ఎంత త్వరగా తయారుచేసుకుంటే అంత మంచిది. సబ్జెక్టులవారీగా ఏ అంశాలకు ఎంత సమయాన్ని కేటాయించాలనేది ముందుగానే నిర్ణయించుకోవాలి. సాధారణంగా పనులు సకాలంలో పూర్తికావేమోననే ఆలోచనలే ఒత్తిడికి కారణమవుతుంటాయి. వాటికి తావుండకూడదంటే పక్కా ప్రణాళిక తయారు చేసుకోవాల్సిందే. ఆలోచనలను టైమ్‌టేబుల్ రూపంలో పేపర్ మీద పెడితే ఆందోళన చాలా వరకూ తగ్గుతుంది. ఎందుకంటే చేయాల్సిన పనులు కంటికి ఎదురుగా కనిపించడం వల్ల మీ దృష్టి ఎప్పుడూ కార్యాచరణ మీదే ఉంటుంది.

1 రోజువారీ టైమ్ టేబుల్‌లో ఏ సబ్జెక్టుకు ఎంత సమయం కేటాయించాలనేది పక్కాగా ఉండాలి. ఇష్టంగా, కాస్త తేలిగ్గా అనిపించే సబ్జెక్టుకు తక్కువ సమయాన్నీ, కఠినంగా ఉండేవాటికి ఎక్కువ సమయాన్నీ కేటాయించాలి. మధ్యలో కాస్త విరామం ఉండేలానూ చూసుకోవాలి. ఏమాత్రం విశ్రాంతి లేకుండా చదివితే ఒత్తిడి మరింత పెరుగుతుంది. మానసికంగానూ, శారీరకంగానూ బాగా అలసిపోతారు కూడా. అందుకే టైమ్‌టేబుల్‌ను పాటించడంతోపాటు విరామం తీసుకోవడమూ ముఖ్యమే.

2 పునశ్చరణ చేయడంలో ఎవరికి అనువైన పద్ధతిని వాళ్లు ఎంచుకోవాలి. ఒకే పద్ధతి అందరికీ పని చేయదు. కొందరికి చదివినవాటిని మళ్లీ ఒక సారి చూసుకుంటే సరిపోతుంది. కొందరేమో ఒక సారి చూడకుండా రాసుకుంటేగానీ గుర్తుంచుకోలేరు. మరికొందరేమో ఎదుటివాళ్లు చదివితే విని కూడా గుర్తు పెట్టుకోగలుగుతారు.

3 చదివే విధానంతోపాటు.. చదువుకునే వేళల్లోనూ ఎవరికి అనువైన పద్ధతి వారికి ఉంటుంది. కొందరు అర్ధరాత్రి వరకూ మెలకువగా ఉండి చదివి... ఆలస్యంగా నిద్రలేస్తారు. మరికొందరు రాత్రి త్వరగా పడుకుని తెల్లవారు జామునే లేస్తే బాగా చదువుకోగలుగుతారు.

4 రివిజన్ చేసే ప్రదేశానికీ ప్రాధాన్యం ఉంటుంది. దీనికోసం ఎలాంటి అవాంతరాలకూ అవకాశం లేని చోటునే ఎంచుకోవాలి. ఉదాహరణకు కొందరు తమ ఇంట్లో ప్రత్యేకంగా కేటాయించుకున్న ప్రదేశంలో కూర్చుని మాత్రమే చదవగలరు. అలా చదివినప్పుడే బాగా గుర్తుంటాయి. సాధారణంగా నిశ్శబ్దంగా ఉండే ప్రదేశాల్లోనే ప్రశాంతంగా చదువుకోగలుగుతారు.

5 రివిజన్ టైమ్‌టేబుల్‌ను పక్కాగా అమలుచేయాలంటే.. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి. చుట్టుపక్కల స్మార్ట్‌ఫోన్ లేకుండానూ జాగ్రత్తపడాలి. ఈ విషయంలో మీరు ఎంత కఠినంగా ఉంటే అంత మంచిది. విరామ సమయంలో స్మార్ట్‌ఫోన్‌ను వినియోగించినా మీ దృష్టి వాటిలోని అంశాలపైకి మరలే ప్రమాదం ఉంటుంది.

6 రివిజన్‌లో భాగంగా పాత ప్రశ్నపత్రాలనూ సాధన చేయొచ్చు. ఎందుకంటే మీరు ఎంచుకుని ప్రత్యేకంగా చదివినవన్నీ ముఖ్యమైనవి కాకపోవచ్చు. కానీ గత కొన్నేళ్లుగా పరీక్షల్లో వచ్చిన ముఖ్యమైన ప్రశ్నలను చదవడం వల్ల ప్రయోజనం ఉంటుంది.

సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్‌లో అవకాశాలు

హైదరాబాద్‌లోని సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ 96 జూనియర్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ, ధ్రువపత్రాల పరిశీలనతో అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ఏ పోస్టులు.. ఎన్ని?

★ సూపర్‌వైజర్ (టీవో-ప్రింటింగ్)-2 ★ సూపర్‌వైజర్ (టెక్-కంట్రోల్)-5 ★ సూపర్‌వైజర్ (ఓఎల్)-1 ★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్-12 ★ జూనియర్ టెక్నీషియన్ (ప్రింటింగ్/ కంట్రోల్): 68 ★ జూనియర్ టెక్నీషియన్ (ఫిట్టర్): 3 ★ జూనియర్ టెక్నీషియన్ (వెల్డర్): 1 ★ జూనియర్ టెక్నీషియన్ (ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్):3 ★ఫైర్‌మ్యాన్:1

ప్రింటింగ్/ కంట్రోల్, ఇంజినీరింగ్, రిసోర్స్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి.

వయసు: సూపర్‌వైజర్/ సూపర్‌వైజర్ (టెక్నికల్ కంట్రోల్) పోస్టులకు 18-30 సంవత్సరాలు, జూనియర్ టెక్నీషియన్ (ప్రింటింగ్/ కంట్రోల్) జూనియర్ టెక్నీషియన్ - ఫిట్టర్/ వెల్డర్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ పోస్టులకు 18-25 ఏళ్లు, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ పోస్టులకు 18-28 ఏళ్ల మధ్య ఉండాలి.

● గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్లు, పీడబ్ల్యూబీడీలకు 10-15 ఏళ్లు, ఎక్స్‌సర్వీస్‌మెన్‌కు 3 ఏళ్ల సడలింపు ఉంటుంది. డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులకు గరిష్ఠ వయసు లేదు.

దరఖాస్తు రుసుము రూ.600. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగ అభ్యర్థులకు రూ.200.

1. జూనియర్ టెక్నీషియన్ (ప్రింటింగ్/ కంట్రోల్)-68: ప్రింటింగ్ ట్రేడ్‌లో ఎన్‌సీవీట